# ఎ.వై. ఇంగ్లీషు మీడియం స్కూల్

## సమాచార పత్రిక



ఫోన్: 08814-252478, సెల్: 09849154629

గుంపర్రు పోస్టు, దొడ్డిపట్ల, ప॥గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 534266 ఇమెయిల్: yahweh@vsnl.com (Tony Suckla)



వాల్యూమ్ : 1; ఇష్యూ: 1 For Private Circulation Only డిసెంబరు 2007


# సంపూర్ణ విద్యను ఇచ్చుట

**సామెతలు 4:7-9**

" జ్ఞానము సంపాదించు కొనుటయే జ్ఞానమునకు ముఖ్యాంశము. నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్పచేసినయెడల అది నిన్ను హెచ్చించును. దాని కౌగిలించినయెడల అది నీకు ఘనతను తెచ్చును. అది నీ తలకు అందమైన మాలిక కట్టును."

ఎ. వై. ఇంగ్లీషు మీడియం పాఠశాల యొక్క మొట్టమొదటి సమాచార పత్రికకు సుస్వాగతం. తల్లిదండ్రులు, సమాజము మరియు శ్రేయోభిలాషులు, యాజమాన్యముతో ఆరోగ్యకరమైన సంబంధమును స్థిరపరచుటకు, నియమిత కాలపరిమితి చొప్పున, ఈ సమాచార పత్రికను విడుదల చేయవలెనని ఆశించుచున్నాము.

విద్యార్థులలో శారీరక, మానసిక, నైతిక విలువలను పెంపొందించి, ఆయా రంగాలలో శిక్షణనిచ్చుట మంచిదని మా పాఠశాల యాజమాన్యం విశ్వసించుచున్నది. ఈ మూడు శాఖలు లేకుండ ఏ విద్యాభ్యాసం సంపూర్ణమవదు.

## శారీరక విద్యలో శిక్షణ

శరీరము మరియు మనస్సును బలపరచుటకు, ఉల్లాసపరచుటకు వ్యాయామ శిక్షణా కార్యక్రమములను మేము సంవత్సరము పొడుగునా జరుపుతున్నాము. దానితోపాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను జీవన విధానాన్ని మేము నేర్పుచున్నాము. నెలకు విద్యార్థికి కేవలం 40 రూపాయలకే ప్రతిరోజూ పాఠశాలలో పౌష్టికాహారము ఇవ్వబడుచున్నది. అది, ఒక విద్యార్థికి, ఒక్కరోజుకి రూ॥ 2 అవుతుంది. ఆహారములో ముడిబియ్యంతో వండిన అన్నం, పప్పు మరియు కూరలు ఇవ్వబడును. వీటికి తోడుగా, వారానికి ఒక్కసారి చపాతీలు మరియు కోడిగ్రుడ్డు ఇవ్వబడును. ప్రతిరోజూ ఆహారముతోపాటు అరటిపండు, జామకాయ వంటి పండ్లు లేక క్యారట్ వంటి కూరగాయ ఇవ్వబడతాయి. మా విద్యార్థులలో సగం మంది వరకూ ఈ ఆహారాన్ని తీసికొంటున్నారు. మీ పిల్లలు ఈ భోజనాన్ని తీసికోకుండా ఉన్నట్లయితే, ఒకవేళ మీరు మీ పిల్లలకు ఇవ్వాలని ఆశిస్తే, పాఠశాల యాజమాన్యము వారిని సంప్రదించవలెను.

## మానసిక విద్యలో శిక్షణ

మేము విద్యార్థులకు ఉత్తమమైన విద్యనందించాలని ఆశిస్తున్నాము, అనగా, విద్యార్థులకు బోధించుటకు ఉత్తమమైన పుస్తకాలుండాలి. కావున శ్రేష్టమైన పుస్తకముల ద్వారా విద్యార్థులకు శిక్షణనిచ్చుటకు మేము నిరంతరం కృషిచేస్తున్నాము. ఈ సంవత్సరము మేము వివిధ సబ్జెక్టులలో పుస్తకములను అనేక పుస్తకములతో సరిపోల్చి చూచి ఎంచుకున్నాము. ప్రతి సబ్జెక్టుకు మేము ఎంచుకొనిన పుస్తకములు మన దేశములో అందుబాటులో ఉన్న పుస్తకములలో అత్యుత్తమ విలువలు కలిగినవని మేము నమ్ముచున్నాము. మా పాఠ్య ప్రణాళిక మరియు పాలకొల్లులోగల కోర్బెట్ పాఠశాల వారు ఉపయోగించుచున్న పాఠ్య ప్రణాళిక రెండూ ఒక్కటే. సంవత్సరం పొడువునా జరుపబడు త్రైమాస మరియు యూనిట్ పరీక్షల ఫలితాలను పంపుటద్వారా, తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధి చూడగలరు. ఈ అభివృద్ధి పత్రాలను తల్లిదండ్రులు సంతకముచేసి పాఠశాలకు తిరిగి పంపవలెను.

## నీతి శాస్త్రములో శిక్షణ

తమ జీవితాలలో తెలివైన నిర్ణయాలు తీసికొనుటకు తప్పొప్పుల మధ్యగల వ్యత్యాసమును



కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న బ్రదర్ టోనీగారు

పిల్లలకు చిన్నతనములోనే నేర్పవలెను. బైబిలు గ్రంథములో వ్రాయబడియున్న పది ఆజ్ఞల ద్వారా విద్యార్థులు తప్పొప్పులను తెలిసికొనగలరని పాఠశాల సిబ్బంది విశ్వసించుచున్నది. ఈ నీతి సూత్రములే విద్యార్థులకు నేర్పబడుచున్నవి.




## పాఠశాల నీతివాక్యం

"యవే యందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము" సామెతలు 9:10

## పాఠశాల ఫీజు

ఎ.వై.ఇ.ఎమ్. పాఠశాల విద్యార్థుల ఫీజులు అతి తక్కువగా విద్యార్థులందరు సరియైన విద్యనభ్యసించుటకు అనుగుణముగానున్నవి. అనాథ పిల్లలకు సగము ఫీజు ఇవ్వబడింది.

# టీకాలు వేయుట

ఈ మధ్యనే ఆరోగ్య విభాగము వారు ఎ.వై.ఇ.ఎమ్ పాఠశాలకు తమ ప్రతినిధిని ఒకటవ తరగతి, అంతకంటే చిన్న తరగతుల విద్యార్థులకు పోలియో టీకాలు వేయుటకు పంపారు. అంతకు క్రితమే నేను ఒక వార్తాపత్రికలో విశాఖపట్టణంలో ఉదయం పోలియో టీకా వేయించుకొన్న ఒక పిల్లవాడు అదేరోజు మధ్యాహ్నం మరణించాడు అన్న వార్తను చదివాను. కాబట్టి, ఒకవేళ ఆ పోలియో టీకాల వల్ల విద్యార్థులకు ఏదైనా ఆపద సంభవిస్తే ఆరోగ్య విభాగము వారు భాధ్యత వహిస్తున్నట్లు వ్రాతపూర్వకముగా వ్రాసివ్వగలరేమోనని ఆ ఆరోగ్య విభాగము వారి అధికారిని అడిగాను. కాని ఆ అధికారి అటువంటి పత్రమేదీ ఇవ్వమని చెప్పారు. విద్యార్థులకు మా పాఠశాలలో టీకాలు వేయుటకు వారికి అనుమతి ఇవ్వకమునుపు, విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి వారి అనుమతి లేక అసమ్మతిని పొందడం అవసరమని నేను ఆ అధికారికి చెప్పాను. ఆ విధముగా నేను తల్లిదండ్రులు తమ సంతకములను చేయుటకు ఈ మధ్యనే ఉత్తరం పంపాను.

అప్పటి నుండి ఈ విషయమును గురించి అధ్యయనము చేసాను, నేను తెలిసికొనిన సత్యములను మీరును తెలిసికొనవలసిన అవసర మున్నది. ఈ పోలియో టీకాలు, కోతుల యొక్క మూత్రపిండాలలో పెరుగుతాయి. ఇలా పెరిగిన ఈ వైరసు బలహీన దశలో ఉండగా వాటిని చుక్కల రూపములో మీ పిల్లలకు ఇవ్వబడుతుంది. బలహీన స్థితిలో ఉన్న వైరస్‌ని ఇచ్చుటలోగల ఉద్దేశ్యము, ఈ బలహీన స్థితిలో ఉన్న వైరస్ శరీరములో అభివృద్ధి చెంది సహజ వ్యాధి నిరోధక శక్తి పెరుగుటవలన తరువాత వచ్చు వైరసును ఎదుర్కొనగలదు. అనేక మందికి టీకాల వల్ల ఎటువంటి ప్రమాదములుండవు. కాని కొంతమంది పిల్లల్లో ఈ పోలియో టీకాలు వ్యతిరేక ప్రభావాన్ని చూపుతాయి. మరణించిన వైరసు టీకాను కనుగొన్న డా॥ యోనస్ సాక్, జీవంగల పోలియో వైరసు వల్లనే 1961 (వాషింగ్‌టన్ పోస్టు సెప్టెంబర్ 24, 1976) నుండి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు భారతదేశాలలోగల పోలియో స్థితికి కారణమని ధృవపరచి చెప్పారు. కావున పోలియో టీకాలు వేయించుకొనుట వలన కొంతవరకూ అపాయమున్నదని చెప్పవచ్చును.

పోలియోను ఎదుర్కొనుటకు పోలియో టీకాల బదులుగా మరింకేమైనా మందు ఉన్నదా? అవును, ఉన్నది. అది డా॥ బెంజిమెన్ శాండ్‌లర్ అను ఒక పౌష్టికాహార నిపుణులు చెప్పారు. పోలియోకి మరియు శుద్ధిచేయబడిన చక్కెర మరియు పిండి పదార్థములను (బంగాళదుంప, బియ్యంపిండితో చేసిన పదార్థములు) వేడి వాతావరణములో అత్యధికముగా తీసికొనుటకు మధ్యన సంబంధమున్నదని కూడా ఆయన చెప్పారు. అనేకమంది పోలియో వైరసును ఎదుర్కొంటున్నప్పటికినీ, వైరస్ యొక్క ప్రమాదము నుండి అరికట్టుటకు వారి శరీరము తగినంత శక్తివంతముగా ఉంటుంది. కాని అత్యధికముగా చక్కెర వాడకము వలన పోలియో మరియు ఇతర వైరసులను ఎదుర్కొను శక్తి తగ్గి పోతుంది.

1949 సం॥లో డా॥ బెంజమిన్ శాండ్‌లర్ సోడా, ఐస్‌క్రీమ్ మరియు కృత్రిమ తీపి పదార్థములను తీసికొనుటను తగ్గించవలసినదిగా అమెరికా మరియు ఉత్తర కెరొలీనా ప్రజలను హెచ్చరించారు. ఉత్తర కెరొలీనా ప్రజలు పంచదార వాడకమును ఆ సంవత్సరము 90 శాతము తగ్గించుట ద్వారా పోలియో శాతము కూడా 90 శాతము తగ్గిపోయాయి. (ఉత్తర కెరొలీనా రాష్ట్రములో 1948 సం॥లో పోలియో కేసులు 2,498 ఉండగా, 1949 సం॥లో నమోదయిన పోలియో కేసులు 229 అని ఆరోగ్యశాఖ వారు ఇచ్చిన సమాచారము).

కాని, కోకోకోల మరియు ఇతర చక్కెర పదార్థములను తయారుచేయు కంపెనీలు అన్నియు కలిసి డా॥ శాండ్‌లర్ యొక్క నివేదిక కేవలం యాధృచ్ఛికమని ప్రజలను నమ్మించుటకు ప్రయత్నించాయి. ఆ విధముగా 1950లో, చక్కెర పదార్థముల యొక్క అమ్మకము తిరిగి మామూలు పరిస్థితికి వచ్చింది. అదే సంవత్సరము పోలియో కూడా మామూలు పరిస్థితికి వచ్చింది. కావున మీరు, మీ కుటుంబం పోలియో నుండి రక్షించుకొనుటకు పంచదార మరియు శుద్ధిచేయబడిన పిండి పదార్థములను తినడం పూర్తిగా మానివేయవలెను.

మరియు సాధారణముగా పోలియో వైరసు, మానవ మలము ద్వారా వ్యాప్తిచెందును. కనుక మరుగు దొడ్లను సరియైన రీతిలో ఉపయోగించుట ఎంతో అవసరము. గ్రామాల్లో అనేకమంది రోడ్డు ప్రక్కల మల విసర్జన చేయటం జరుగుతుంది, ఇటువంటి అపరిశుభ్రమైన అనాగరికమైన అలవాట్లు ద్వారా పోలియో మరియు ఇతర వైరస్‌లు వ్యాప్తి చెందుటకు కారణమవుతున్నాయి. ఇందునుగూర్చి బైబిలు గ్రంథము ఇలా చెబుతున్నది, "ఎలోహీం అయిన యవే నీలో అసహ్యమైన దేనినైనను చూచి నిన్ను విడువకుండునట్లు నీ పాళెము పరిశుద్ధముగా ఉండవలెను." ద్వితియోపదేశకాండము 23:12-14. గ్రామ ప్రజల యొక్క ఆరోగ్యము, పరిశుభ్రత కొరకు అందరు మరుగుదొడ్లను నిర్మించుకొనవలసినదిగా మేము ప్రోత్సహిస్తున్నాము. కనీసం ప్రభుత్వం వారు నిర్మించిన మరుగుదొడ్లనైనను ఉపయోగించవలెను.

## క్వార్టర్లీ పరీక్షలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థుల వివరాలు!

**నర్సరీ** : డి. అంజలి. 23 మంది విద్యార్థులలో అత్యధిక మార్కులను సాధించింది. మొత్తంమీద 76 శాతం మార్కులను పొందింది. నర్సరీ పరీక్షలలో, అంకెలు, ఆంగ్లము, పద్యములు (రైమ్స్), చిత్రలేఖనము, సంభాషణ మొదలగునవి ఉంటాయి.



**లోయర్ కిండర్ గార్టెన్** : సి. హెచ్. సోని, 15 మంది విద్యార్థులలో అత్యధిక మార్కులను సాధించింది. మొత్తం మీద 96 శాతం మార్కులను పొందింది. L.K.G లో ఉన్న పరీక్షలు – ఆంగ్లం, చిత్రలేఖనము, సంభాషణ, లెక్కలు, జనరల్ నాలెడ్జి మరియు పెయింటింగు.

**అప్పర్ కిండర్ గార్టెన్** : ఇ. మహేష్. నలుగురు విద్యార్థులలో అత్యధిక మార్కులను సాధించాడు. మొత్తం మీద 96 శాతం మార్కులను పొందాడు. U.K.G లో ఉన్న పరీక్షలు – హిందీ, తెలుగు, ఆంగ్లం, సాంఘిక శాస్త్రము, సామాన్య శాస్త్రము, లెక్కలు, చిత్రలేఖనము మరియు జనరల్ నాలెడ్జి.

**మొదటి తరగతి** : ఎ. పృథ్వి, 13 మంది విద్యార్థులలో అత్యధిక మార్కులను సాధించాడు. మొత్తం మీద 91 శాతం సాధించాడు. మొదటి తరగతిలో జరుగు పరీక్షలు – ఆంగ్లము, వ్యాకరణము, లెక్కలు, సామాన్య శాస్త్రము, సాంఘిక శాస్త్రము, హిందీ, తెలుగు, జనరల్ నాలెడ్జి మరియు కంప్యూటరు.



**రెండవ తరగతి :** పి. జాన్ కెవిన్, 8 మంది విద్యార్థులలో అత్యధిక మార్కులతో 85 శాతం పొందాడు. మొదటి తరగతిలో జరుపబడు పరీక్షలన్నీ రెండవ తరగతిలో కూడా ఉంటాయి.

**మూడవ తరగతి :** పి.సాయి దుర్గ, నలుగురు విద్యార్థులలో అత్యధిక మార్కులతో 91 శాతం పొందింది. మొదటి తరగతికి జరుపబడు పరీక్షలన్నీ వీరికి కూడా ఉంటాయి.





## హాఫ్ ఇయర్లీ పరీక్షలు డిసెంబరు 17, 2007న జరుగును

**నాలుగవ తరగతి:** వి. హిమబిందు, నలుగురు విద్యార్థులలో అత్యధిక మార్కులతో మొత్తం మీద 88 శాతం మార్కులను పొందింది. వీరికి కూడ మొదటి తరగతి జరుపబడు పరీక్షలన్నీ ఉంటాయి.



**ఐదవ తరగతి:** జి. రమేష్, ఇద్దరు విద్యార్థులలో అత్యధిక మార్కులతో 79 శాతం పొందాడు. వీరికి కూడా మొదటి తరగతికి జరుపబడు పరీక్షలన్నీ ఉంటాయి. అనారోగ్య కారణము వలన, జి. రమేష్ సాంఘిక శాస్త్రము పరీక్ష వ్రాయలేకపోయాడు, లేకుంటే 80 శాతం పైగా వచ్చియుండేది.



## ఉపాధ్యాయుల వివరాలు



శ్రీ పి. జాన్ కీట్స్‌గారు మరియు శ్రీమతి స్వర్ణగారు, ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకూ ఉన్న ఉపాధ్యాయులలో చదువుట, వ్రాయుట మరియు ఆంగ్లములో మాటలాడుటలో సరియైన అవగాహన కలిగిన ఉపాధ్యాయులుగా వీరిరువురు ఎంపిక అయ్యారు. మా పాఠశాల ఉపాధ్యాయులలో సీనియర్లయిన పి. జాన్ మరియు వారి సతీమణి స్వర్ణగారు ఐదు సంవత్సరముల క్రితం మా పాఠశాల విద్యార్థులకు బోధించుటకు ఇక్కడకు వచ్చియున్నారు. జాన్‌గారు నరసాపురంలో పెరిగి, అర్థికశాస్త్రములో తన బి.ఏ. డిగ్రీని విశాఖపట్టణంలో పొందారు. తరువాత నర్సాపురంలో ఎమ్.ఏ. డిగ్రీని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో చేసారు. ఆంగ్లములో ఎమ్.ఏ. డిగ్రీని ఒక సంవత్సరము చదివారు కాని పూర్తిచేయలేదు. జాన్‌గారు మూడవ తరగతి పిల్లలకు బోధించుచున్నారు.

శ్రీమతి స్వర్ణగారు రాజమండ్రిలో పెరిగి, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌లో బి.ఏ. డిగ్రీని పొందారు. స్వర్ణగారు ఐదవ తరగతికి భోదిస్తారు మరియు హిందీ కూడా భోదిస్తారు. స్వర్ణగారు తన వివాహమునకు ముందు రాజమండ్రిలో ఒక పాఠశాలలో హిందీ భోదించెడివారు. స్కూల్ అయిపోయిన తరువాత సోమవారం నుండి గురువారం వరకు స్వర్ణగారు అతితక్కువ ఫీజులతో ట్యూషన్‌లు చెప్పుచున్నారు. జాన్ మరియు స్వర్ణగార్లకు ఇద్దరు పిల్లలు. జాన్ డేవిడ్ - మూడవ తరగతి మరియు జాన్ కెవిన్ - రెండవ తరగతి. జాన్ మరియు స్వర్ణగార్లిద్దరూ ఆంగ్లమును అనర్గళముగా మాట్లాడగలరు మరియు విద్యార్థులు తమ చదువులలో రాణించవలెనన్న కాంక్షను కలిగి ఆ దిశగా శ్రమిస్తూ, ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. జాన్‌గారు మరియు స్వర్ణగారు పాఠశాలను చాకచక్యంగా నిర్వహిస్తూ దానికి సంబంధిత కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉంటారు.

